# జీవన శిల్పం

కథానికలు



కన్నెగంటి (యలమాటి) అనసూయ

# జీవన శిల్పం

కథానికలు

కన్నెగంటి (యలమాటి) అనసూయ

శ్రీ రవి పవన్ పబ్లికేషన్స్
హైదరాబాద్

## Jeevana Shilpam

By **Kanneganti (Yalamati) Anasuya**

© Kanneganti (Yalamati) Anasuya

*First Edition* : 2012

*Price* : ` 100/- $ 10

*For Copies* :
**K. Anasuya**
406, Vindhya - 4, Jaya Bharathi Gardens,
Kukatpally 'Y' Junction,
Hyderabad - 500 018

&
**All leading Bookshops**

*Book Production* :
Pustaka Shilpi
**T. Muralidhar Gowd**
9393 176 552

*Cover Design* :
**Bapu**

*D.T.P.* :
**K.B.T. Kondaiah**

*Published by* :
**Sri Ravi Pavan Publications**
Hyderabad - 500 018
Ph: 9246 541 249

*Printed at :*
**Karshak Art Printers**
(*Multicolour Printers & Designers*)
40-APHB, Vidyanagar, Hyderabad - 500 044
Ph : 040-2761 8261



***యద్దనపూడి సులోచనారాణి***
ప్రముఖ రచయిత్రి, హైదరాబాద్

# మరచిపోలేని కథలు

**క**న్నెగంటి అనసూయ కథల్లో నిశితమైన మానవతాదృక్కోణం, స్పష్టమైన భావ చైతన్యం, నిర్దిష్టమైన కథాగమ్యం సుస్పష్టంగా మనకి కన్పిస్తాయి. ఉదాహరణకి పడమటి సంధ్యారాగం కథలో, ముష్టిదానిలా కన్పించే పుస్తక ప్రేమికురాలు. ఒకసారి ఈ కథ చదివితే ఆమెని మనం ఎన్నటికీ మరచిపోలేం.

'భగవంతుడా! ఈ మనుషుల్లో కాస్తంత మానవత్వం నింపవూ! కష్టాల్లోనున్నవాళ్ళ కష్టాన్ని గుర్తించేలా చెయ్యి స్వామీ!' ఇది మానవాళి తరఫున రచయిత్రి దైవానికి ఘటించిన అంజలి అనిపిస్తుంది.

'ప్రోత్సాహం' అనే కథలో సెల్ఫ్ పిటీతో ఎదుటి వారి వైపు అహర్నిశలూ, సానుభూతికోసం చూసే భాగస్వామితో కలిసి బతకాల్సి వస్తూ ఛేదించలేని మధ్యతరగతి సంప్రదాయాల ముళ్ళ కంచె వెనక నిలబడిన యువతి కథ మనల్ని ఆలోచింపజేస్తుంది.

'మళ్ళీ బడికి'లో సైదులు పాత్ర మన మనసుల్ని ద్రవింపజేస్తుంది. కథకి ముగింపు చెప్పటం చాలా బాగుంది.

'చిరునవ్వు' కథలో వధువు అనే మాట "మాటలు–భావాలు ఏమీ లేని మొక్క కూడా ఒకచోట పీకి ఇంకోచోటవేస్తే మట్టీ–నీరూ వున్నా సరిగ్గా నిలబడటానికి వారంపైనే పడుతుంది. తర్వాత ఏ ఆటంకం లేకుండా ఎదుగుతూనే వుంటుంది. ఇక మనుష్యుల సంగతేముంది? వారం, నెల, లేదా సంవత్సరం తర్వాత కలసిపోవల్సిన వాళ్ళమే కదా!" మన అరెంజ్డ్ మేరేజిల్లో ఉన్న మూల సూత్రం చాలా చక్కగా వ్యక్తీకరించింది సోదరి అనసూయ.

ఈమె కలం నుంచి మరిన్ని కథలు రావాలని ఆశిస్తూ...

శుభాశీస్సులతో
***యద్దనపూడి సులోచనారాణి***

*నారా చంద్రబాబు నాయుడు*

అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ, హైదరాబాదు,

మాజీ ముఖ్యమంత్రి, ఆం.ప్ర.

# అభినందన

**జీ**వన ప్రయాణంలో ఎదురయ్యే సంఘటనలనే కథా వస్తువుగా స్వీకరించి అక్షర మాలగా కూర్చడం కొందరికే సాధ్యం. అలాంటి వారిలో ఒకరు కన్నెగంటి (యలమాటి) అనసూయగారు. ఆమె రచనలు... పాఠకులను ఆలోచింపజేయడంతోపాటు చైతన్యానికి బీజం వేస్తాయనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. నేటి యాంత్రిక జీవితంలో మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలుగా మారిపోతున్న తరుణంలో 'కుటుంబ బాంధవ్య' కథనాలను పాఠకుల హృదయాలకు హత్తుకునేలా అనసూయగారు జీవం పోయడం అభినందనీయం. సుప్రభాతం, ఆంధ్రభూమి, తెలుగు విద్యార్థి వంటి వార, మాస పత్రికలలో ప్రచురితమైన ఆమె రచనలు జాతిని మేల్కొలిపేలా వున్నాయి. సమాజంలోని సంఘర్షణలకు వివిధ కోణాల్లో అక్షర రూపం ఇవ్వడం ఆమె రచనా శైలికి అద్దం పడుతోంది. జీవన వైవిధ్యాన్ని, వైరుధ్యాన్ని ప్రతిబింబిస్తూ కథలను సృజనాత్మకంగా రాసేందుకు ప్రయత్నించిన తీరు ప్రశంసనీయం. సాహిత్య మాగాణిలో సువర్ణాక్షరాలు పండించే దిశలో మరెన్నో రచనలు చేయాలని ఆకాంక్షిస్తూ...

మీ

**(నారా చంద్రబాబునాయుడు)**

తెలుగు దేశం పార్టీ అధినేత



*డా॥ వాసా ప్రభావతి*

ప్రముఖ రచయిత్రి

# ఆలోచింపచేసే కథానికలు

**నే**డు అందరికీ ఇష్టమైన సాహితీ ప్రక్రియ కథానిక. కథానికకు వస్తువు ఏదైనా కావచ్చు 'రచయిత చెప్పేవిధానం మీద, రచనాశిల్పంమీద ఆధారపడి ఉంటుంది. కథానికకు ప్రధాన లక్షణం చదివించే గుణం. ఎంత క్లుప్తంగా చెప్పగలిగితే అంత చదివిస్తుంది.

దిన, వార, పక్ష,మాస పత్రికలెన్నో కథానికలను ప్రోత్సహిస్తున్నాయి. రచనకు స్త్రీ, పురుష భేదంలేదు. ఈనాడు రచయితలతోపాటు రచయిత్రులెందరో చక్కటి రచనలు పండిస్తున్నారు. బండారు అచ్చమాంబతో ప్రారంభమైన కథానిక రచన మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది.

శ్రీమతి కన్నెగంటి అనసూయ ప్రముఖ సంఘ సేవకురాలు. రాజకీయరంగంలో కూడా ఆమె ఆరితేరిన నారీమణి. కథానికా రచనలో కూడా ఆమెకు అభిరుచి ఉంది. ఆమె రచనలు అనేక పత్రికలలో ప్రచురితమయ్యాయి. ఈ సంపుటిలోని మొదటి కథానిక "పడమటి సంధ్యారాగం"లో ముష్టిదానిలా పుస్తకాల మూట పట్టుకు తిరుగుతున్న ఒక అనాథ స్త్రీ పాత్ర మన మనసులను కలిచివేస్తుంది. ఆమెను ఆదుకొని ఏదైనా హోంలో చేరిపిస్తే ఎంత బాగుంటుందనే ఆలోచన పాఠకులను ఆలోచింపచేస్తుంది. నిజంగా అందరూ అలా అనుకుంటే ఎందరో అనాథలకు విముక్తి కలుగుతుందనే ఆలోచన కలిగిస్తుంది కూడా!

"జీవన శిల్పం" చిన్న కథానికే అయినా శేఖరం చేత తీర్చి దిద్దబడిన జీవన శిల్పంలా భార్య లక్ష్మి వెలిగిపోయినా ఈ కథానిక రచయిత్రి చేతిలో తీర్చిదిద్దబడిన జీవన కథాశిల్పమని చెప్పవచ్చు.

"ఒడ్డుకు చేర్చిన కెరటం" కథలో తండ్రికి పిండప్రదానం చేసి గోదావరి పుష్కరాలలో దాన ధర్మాలు చెయ్యడం కంటె కష్టాలలో ఉన్న వారిని అన్ని విధాల ఆదుకోవడం మంచిదనుకున్న ఓ కలెక్టరు మనస్తత్వం వర్ణించిన తీరు పాఠకులను ఎంతగానో ఆకట్టుకొంటుంది.

'చైతన్యం' కథానిక రెండు పేజీలే అయినా గింజలు లెక్క పెట్టుకుని బట్టలు ఉతికి తెచ్చే మడేలు, భార్యతో రాత్రిబడుల వలన చదువుకుని లెక్కలు, అక్షరాలు నేర్చి చైతన్యవంతులైన విధానం తెలియచెప్పిన ఆదర్శవంతమైన కథానిక.

అలాగే "ఏ సంధి" ఒక పేజీ కథానికే. ఒక పేజీ కథ, కార్డు కథ అంటూ పోటీలు కూడా నిర్వహిస్తున్నారు. కొన్ని పత్రికలలో ఆ కథానికల్లో వస్తు లోపం, శిల్పలోపం ఉండదని కొందరి అభిప్రాయం కూడా! కాని కన్నెగంటి అనసూయ చిన్న కథానికలు కూడా పేర్కొనదగినవే! చిన్న కథానికలు రాయడంలో సిద్ధహస్తురాలని ఇవి చదివిన వారికి అర్థమవుతుంది.

ఈ సంపుటిలోని "అమ్మా! నాకు పుట్టాలని లేదు", "కన్నీరా కారకే గోదారి కొరదలొస్తాయి" కథలు మనసును కరిగిస్తాయి. రెండొందలు, ప్రోత్సాహం, చిరునవ్వు మళ్ళీ బడికి, వ్యాపారం మొదలైనవి ఆలోచింపచేస్తాయి.

"బియ్యపు రవ్వ ఉప్మా", "పెరటి మొక్క" మొదలైనవి "ఏ వస్తువైనా కథానికకు అర్హమే?" అని తెలియజేస్తాయి. ఏ రచనకైనా వస్తువు ఇలాగే ఉండాలి లేక అలాగే ఉండాలని ఎవరూ ఆంక్షలు విధించలేరు.

ఏ రచనకైనా ప్రధానమైన లక్షణం చదివించే గుణం. కన్నెగంటి అనసూయ కథానికలలో ఆ గుణం పుష్కలంగా ఉంది. ఏ విషయం తీసుకున్నా అర్థమయ్యేలా చెప్పడం ఆమె శైలిలోని ప్రత్యేకత.

చదువరులను పక్కదారి పట్టించకుండా ఆలోచింపచేసే లక్షణం రచనకు ప్రధానగుణం. ఆమె రచనల్లో ఆ గుణం పుష్కలంగా ఉంది. రాయాలనే తపన ఆమెకు ఉంది. రాయగల శక్తి ఆమె కలానికి ఉంది. భాషలో ఆంగ్లపదాలు తగ్గిస్తే ఆమె రచనలో తెలుగుతనం మరింత గుబాళించేది. మరిన్ని కథానికలు ఆమె కలం నుంచి జాలువారాలని కోరుకుందాం.

***డా॥ వాసా ప్రభావతి***



***వి. ఉషా రాణి,*** *ఐ.ఎ.ఎస్.*
కమీషనర్ & డైరెక్టర్, వ్యవసాయశాఖ,
హైదరాబాద్, ఆం.ప్ర.

# శుభాకాంక్షలు

శ్రీమతి కన్నెగంటి అనసూయ, మనకున్న తెలుగు రచయిత్రులలో ఒక ఆణిముత్యం. వైవిధ్యభరితమైన ఆమె కథలు సమాజం నుంచి వచ్చినవే. సమాజాన్ని మార్చాలి, సమస్యను భిన్నమైన దృక్పథంలో నుంచి చూడాలన్న తపన ప్రతి ఒక్క కథలో మనకు గోచరిస్తుంది. అనసూయ భవిష్యత్తులో మరిన్ని మంచి కథలు వ్రాస్తారనే విషయంలో ఎటువంటి సందేహం లేదు. మంచి కథలను తెలుగు పాఠకులెప్పుడూ ఆదరిస్తారు కాబట్టి ఆమె మరిన్ని విజయాలు సాధించాలని కోరుతూ...

***వి. ఉషారాణి***

*పి. చంద్రశేఖర్ అజాద్*
ప్రముఖ రచయిత, హైదరాబాదు

# ఉరిమే ఉత్సాహం

ఏలూరులో అనసూయగారితో మొదటి పరిచయం. అప్పుడు తను సి.ఆర్. రెడ్డి కళాశాలలో లైబ్రేరియన్‌గా పనిచేస్తుండేవారు. సాహితీ మిత్రులం కొందరం 'రసన' అనే సంస్థను ప్రారంభించాం. అందులో ముఖ్యపాత్రని పోషించింది అనసూయ. తొంభైలనాటి సంగతులు ఇవి. అప్పటికి తనకింకా పెళ్ళికాలేదు.

చిన్న చిన్న కవితలు రాస్తుండేవారు. అలాగే కథలు కూడా. ఏలూరు నుండి వెలువడే పత్రికల్లో ఆమె రచనలు ప్రచురించేవారు. మేం ఎప్పుడు కలుసుకున్నా రచనలు– సినిమాల గురించి చర్చించుకునేవాళ్ళం. ఆమెలో నిరంతరం ఉత్సాహం, ఏదో ఒకటి పదిమందికి ఉపయోగపడే పనిచేయాలనే తపన వుండేది. ఎలాంటి కార్యక్రమం తీసుకున్నా అది విజయవంతం చేసేవరకూ నిద్రపోయేది కాదు.

గ్రంథాలయాలు, ప్రయాణాలు – తను చూస్తున్న మనుషులూ వారి ప్రతిస్పందనలూ తనని రచయిత్రిగా మార్చాయి. ఆ తర్వాత చాలాకాలానికి కన్నెగంటి అనసూయగా హైదరాబాద్‌లో కలిసారు. అదే ఉత్సాహం, అదే తపన. ఓ పక్క సంసార బాధ్యతలు నిర్వహిస్తూనే, ఎప్పటికప్పుడు తన పక్కనున్న మనుషుల్ని కదిలిస్తూ ఏదో ఒక కార్యక్రమం చేపట్టడం మానలేదు. అది రక్తదాన శిబిరం కావచ్చు, అవయవ దానం క్యాంపైనా కావచ్చు, తను నివసిస్తున్న ప్రాంతంలోని సమస్యలు కావచ్చు. ఈ పనులన్నింటా సాహితీ సృజనకు దూరం అవుతున్నాననే భావం ఆమెను వెన్నాడుతూనే వుంది. మధ్య మధ్యలో కథలు రాస్తున్నారు. ఇప్పుడు తొలి సంపుటితో తెలుగు పాఠకుల ముందుకు వస్తున్నారు.

వీటిలో కొన్ని ఏలూరు కథలున్నాయి. మరికొన్ని భాగ్యనగర్ కథలున్నాయి. అనేకానేక సూక్ష్మ అంశాలమీద, అనసూయగారిలాంటి రచయిత్రులు స్పందించాలి. కాదేదీ కథకు అనర్హం. కొంత పేరు వచ్చాక వచ్చే గుర్తింపు సమస్య తొలి రచనల్లో వుండదు. అప్పటి కప్పుడు ఉరిమే ఉత్సాహం తప్ప.

ఈ కథల్లో ఓ అంతః సూత్రం వుంది. శిలని శిల్పంలా రూపొందించాలి. అది ఎవరికి వారు చేసుకోవాలి. బయటి నుండి వచ్చే ప్రోత్సాహం మాత్రమే చాలదు. మనలోవుండే ఆ 'ఫైర్' మాత్రమే ముందుకు నడిపిస్తుంది.



తనను తాను శిల్పంగా మలుచుకునే క్రమంలో వున్న అనసూయగారి కథలు చదవండి. ఇలా కూడా ఆలోచించవచ్చా అని కొన్ని, ఇలాగూ ఆలోచించాలి అని మరికొన్ని కథలు చెబుతాయి.

ఈ కథల్లో గోదావరుంది, స్త్రీ హృదయంవుంది, కష్టాలూ– కన్నీళ్లున్నాయి. జీవితాన్ని ఆనందభరితం చేసుకోవాలనే తపనా అందుకు ఏ స్థాయిలోనయినా ముందుకు కదలటం వుంది. 'బియ్యపు రవ్వ ఉప్మా', 'పెరటిమొక్క', 'ఏ సంధి', 'కన్నీరా కారకే...' 'ఒడ్డుకు చేర్చిన కెరటం' ఇలా అన్ని కథల్లోనూ ఏదో ఒక సమస్య ప్రతిబింబిస్తుంది.

ముందు ముందు రాయబోయే కథల్ని తనదయిన ఒక ప్రత్యేక ముద్రతో సృజించాలని ఆశీర్వదిస్తూ నన్ను ఆప్యాయంగా 'గురువుగారూ' అని పిలిచే శ్రీమతి అనసూయకు అభినందనలతో...

*పి. చంద్రశేఖర అజాద్*

# ఒక్క క్షణం...

“ఓసి దీని దుంపతెగ... మన అనసూయేనా ఇదంతా రాసింది (బుగ్గలునొక్కుకుంటూ) అవ్వ ఏవేడిపిచ్చింది ఏవేడిపిచ్చిందే... సచ్చేవతే... బళ్ళోకెల్తాకి... నువ్వు కర్రట్టుకుని రాయిసెట్టు కాడికెల్తే అది కొడవలోరరుగులమీద, నువు కొడవలోరరుగుల మీదకెలితే అది సెంచయ్యగారి మేడకాడ... నువ్వు సెంచయ్యగారి మేడకాడికెలితే అది... సెంటర్లో సువానమ్మ కొట్టుకాడ... నియ్యనక్కే సూత్తాకూకునీది... బళ్ళో ఇంటిబెల్లు కొట్టేదాకా. బళ్ళో గంట కొట్టేసేకా పిల్లలందర్తో పాటు సంకలో పలకెట్టుకుని... ఎంత మిడిసిపడతా వచ్చేదో ‘నేను బడి గంట కొట్టేదాకా బళ్ళోనే ఉన్నానన్నట్టు...’ ఆ నడక... ఆ వయ్యారం... కళ్ళల్లో ఆడతందే సచ్చేవతే...”

కోడ్డోరు బాపాయి, కరుటూరోరి మాలచ్చుమ్మ, ఈరమ్మత్తయ్య, గోడపక్క సత్తెమ్మత్తయ్య, దొమ్మేటోరి ఎంకాయ్, సూదిన గౌరమ్మ, కిట్టవేణి, ఏగినారమ్మ... ఎవరైనా సరే...

ఆ చల్లబాటు వేళ వీధి అరుగు మీద కూర్చుని నేను కథ రాసేనని మా వీధిలో వెళ్ళేవాళ్ళని పిలచి అమ్మ ఎంతో మురిపెంగా ఆ ప్రతిని చూపించటం తరువాయి. అందరినోటా ఇదేమాట. అవును మరి, నా చిన్నతనంలో నాకు పుస్తకాల సంచీ మెడకి తగిలిచ్చుకుని బళ్ళోకి వెళ్ళటమంటే, మా ఊళ్ళో జాతరప్పుడు మెళ్ళో వేప మండ వేల్లాడదీసి బలివ్వటానికి గోగులమ్మ గుడికాడికి తోలుకుపోతున్న మేకపిల్లే గుర్తొచ్చేది. నాకస్సలు ఇష్టం ఉండేది కాదు బళ్ళోకెళ్ళటమంటే. నేను వెళ్ళనని మారాంచేస్తే మా అమ్మ బడితె పూజ చేసేది నన్ను. ఒకటా రెండా? దాదాపుగా మూడేళ్ళపాటు ఇదే తంతు. మా అమ్మ నన్ను కొట్టడానికి కర్రెత్తినప్పుడల్లా నా ఒంటి మీద ఇంకా దెబ్బ పడకుండానే ఎవరైనా వచ్చి నన్ను ఈ బడి రాకాసి బాధ నుంచి రక్షించకపోతారా అన్న ఆశతో నేనరిచే అరుపులకు ఆ చుట్టుపక్కల ఊళ్ళన్నీ పిక్కటిల్లేవట (ఆ తర్వాత నాల్గో తరగతి నుంచీ డబుల్ ప్రమోషన్ మీద పై తరగతికి వెళ్ళినప్పుడల్లా ఈ సంగతి నాకు అమ్మమ్మ చెప్పేది). బహుశా బలిచ్చేటప్పుడు మేకలు కూడా అంతంత అరుపులు అరిచుండవు నాకు తెలిసీ. అలా ప్రతిరోజూ పొద్దుగూకేవేళ మా ఇంటి ముందున్న రావిచెట్టుమీదకి చేరే కాకులు, గోరింకల అరుపులతో పాటు పొద్దున్నే బళ్ళోకెళ్ళనని ఏడుస్తూ నేను అరిచే అరుపులు కూడా సూర్యుడు తూర్పున ఉదయించటం, పడమటన అస్తమించటమంత సహజమైపోయాయి మరి మా వీధిలో వాళ్ళకి.

అదిగో అలా నా బాల్యస్మృతులు నాకూ, మా ఇంట్లో వాళ్ళకీ, మా ఇరుగూ పొరుగోళ్ళకే కాక మా వీధిలో వెళ్ళేవాళ్ళక్కూడా కోకొల్లలు. పీడకలలే ఎక్కువ కాలం గుర్తుంటాయేమో కదా!

మరి అలాంటిది నేను కథలు రాస్తే ఆశ్చర్యంతో బుగ్గలు నొక్కుకుంటూ ఇలా కాక ఇంకోలా ఎలా అనుకుంటారు చెప్పండి. కానీ వాళ్ళిలా అన్నప్పుడల్లా అవి వింటుంటే



మా అమ్మ కళ్ళల్లో మురిపెం నన్ను బళ్ళోకి పంపటంలో తాను పడ్డ కష్టానికి ప్రతిఫలంగా భావిస్తున్నట్టు అనిపించేది నాకు. దాంతో పాటు నేను రాస్తున్న రాతలు చదివి మా అమ్మదగ్గర నన్నెవరైనా పొగుడుతుంటే...

నాజూగ్గా ఉండే అమ్మ తెల్లని చెంపల్లోకి అధాటున పొంగుకొచ్చే ఆ ఎర్రదనం, ఆనందంతో అమ్మ నవ్వినప్పుడు సాగే సన్నని లేత దొండపండు లాంటి పెదవులు... అవలా విచ్చుకున్నప్పుడు తళుక్కుమనే దానిమ్మగింజల్లాంటి పలువరస... అబ్బా... ఎంత మధురం అమ్మ తలపులు! అదిగో అల్లాంటి మాటలు వింటూ అమ్మ నవ్వే ఆ నవ్వుకోసం రాసాను చాన్నాళ్లు. అమ్మ కాలం చేశాకా ఇది పత్రికల్లో పడితే అమ్మ బహుశా ఇలా నవ్వుతుంది అని, తన్నెంచి నేనొస్తే ఈ భూమ్మీద నన్నుంచి తానెళ్ళిపోయిన అమ్మ మధుర జ్ఞాపకాల కోసమే కాక, అమ్మనేర్పిన ఆ నిర్భయాన్ని, నిజాయితీని, సమయపాలననీ సమాజానికి చాటడం కోసం రాస్తున్నాను.

చేసేదేదో చెప్పటం, చెప్పిందేదో చెయ్యటం, చేసిందే చెప్పటం అమ్మ నేర్పిన మరో ముఖ్యలక్షణం. అంతేకాదు నోటితో మాట్లాడి నొసటితో వెక్కిరించటం, ఎదురుగా ఒకమాట వెనక మరోమాట మాట్లాడేవాళ్ళని అసహ్యించుకుంటూ, ఎప్పుడూ అలాంటి వాళ్ళని నమ్మద్దని చెబుతూనే జీవితాన్ని జీవించమంది తప్ప నటించవద్దని చెప్పిన మేధావి, గైడ్, ఫిలాసఫర్ మా అమ్మ.

ఈ రోజు ఈ విధంగా నా రచనల ద్వారాగానీ, నా మాటలవల్లగానీ, నా చేతల వల్ల గానీ, “మానస స్వచ్ఛంద సేవా సంస్థ” స్థాపించి నేనే గాక నాతోపాటుగా నాలాంటి మనస్తత్వమున్న మరికొంతమంది సహకారంతో నేను చేస్తున్న సేవలకు, ఈ పనులకు స్ఫూర్తి కేవలం మా అమ్మ. ఏమిచ్చి తీర్చుకోగలనమ్మా నీ రుణం?

ఈ పుస్తకం రావటానికి కాదు నేను కథలు రాయటానికి కూడా తన సహాయ సహకారాలందించిన మరో ముఖ్య వ్యక్తి మా శ్రీవారు శ్రీ రవికుమార్‌గారు. నేను వేసే ప్రతి అడుగుకూ అంతర్గత స్ఫూర్తి అమ్మైతే, నేను వేసే ప్రతి అడుగు వెనుకా, నేను దాటిన ప్రతి మైలు రాయి వెనుక నాకు ఉన్నటువంటి అత్యంత బలీయమైన వ్యక్తీ, అదృశ్యశక్తి శ్రీ రవికుమార్‌గారు. సహనం కంటే సముద్రం ఎంత చిన్నదో అనే నానుడి నిజమైతే గనుక నూటికి నూరు శాతం ఆయన సహనానికి మారుపేరు. నేను సముద్రంలో కెరటాన్నయితే ఆయన ఒడ్డు... ఇంతకంటే వారిని గురించి ఏమి చెప్పగలను? ఏమి చెప్పినా తక్కువే!

ఇకపోతే, జీవనపోరాటంలో మేము ఎదుర్కొంటున్న ఆటుపోట్లను చూసి “చీకటి వెనుక వెలుతురు తప్పక ఉంటుందమ్మా... కష్టం వెనకే సుఖం” అంటూ తన ఓదార్పుతో నన్నూరడించిన అత్తయ్య (మా అత్తగారు) శ్రీమతి కన్నెగంటి భారతీదేవి గారికి, “నువ్వేది మొదలు పెట్టినా సక్సెస్ అవుతావమ్మా” అంటూ నన్ను ప్రోత్సహించిన మామయ్య (మా మామగారు) శ్రీ కన్నెగంటి ప్రసాదరావు గారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు.

ఏ క్షణంలో ఫోన్ చేసి ఏమి అడిగి ఇబ్బంది పెట్టినా ఏమీ అనుకోకుండా తన సలహాలతో నా ఆలోచనలకో రూపాన్నిచ్చే నా తమ్ముడు యలమాటి వెంకట కృష్ణారావు నాకు మంచి మిత్రుడు కూడా. వాడి రుణం నేను తీర్చుకోవటం ఏమిటీ? వాడు నా పుట్టిల్లు. అది నా హక్కు. అంతే కాదు ... వాడికి నడక వచ్చినప్పటినుంచీ కూడా చాలాఏళ్ళు... అమ్మకి తెలీకుండా పొలం వెళ్ళి తువ్వాలు నీళ్ళల్లో ముంచి చేపలు పట్టడంలో కానీ, గోడ వెనకమాల గంగి గారి జామచెట్టు కాయలు దొంగతనంగా కోయటంలో కానీ, కాలవ మజ్జెలో ఉన్న (అక్కడ మడుగు ఉంది) కలవ పువ్వు రేకు విడవ కుండా కోసి తీసుకు రావటం కానీ ఇవన్నీ నేను కాదా నేర్పింది... నాతో వాడికెన్నో జ్ఞాపకాలు.

నా అచ్చుయిన కథలను సంకలనంగా తీసుకురావాలనే ఉద్దేశంతో ఆంధ్రుల ఆరాధ్య రచయిత్రి శ్రీమతి యద్దనపూడి సులోనారాణిగారిని కలిసి ముందుమాట రాయమని అభ్యర్థిస్తూ అచ్చుయిన నా కథల కాపీలను అందచేసిన వెంటనే ఒక్కరోజులో వాటిని చదివి వెంటనే నాకు ఫోన్ చేసి– "ఎంత బాగా రాశావు అనసూయా... చాలా బాగున్నాయి నువ్వు రాసిన కథలు. సమాజానికి ఎంతో ఉపయోగపడతాయి" అని ప్రశంసించి వారి పెద్దమనసును చాటుకున్న శ్రీమతి యద్దనపూడి సులోచనారాణి గారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు.

అంత బిజీలో కూడా అడిగిన వెంటనే ముందుమాట రాసిచ్చిన గౌరవనీయులు నా ప్రియతమ నాయకులు శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారికి, మిత్రులు శ్రీమతి వి.ఉషారాణి, ఐ.ఎ.ఎస్. గారికి, ఈ పుస్తకం తీసుకురావటానికే కాక మరెన్నో విధాలుగా నన్ను ప్రోత్సహిస్తూ ముందుకు నడిపిస్తున్న మా గురుతుల్యులు శ్రీమతి వాసా ప్రభావతిగారికి మరియు అడిగినప్పుడల్లా చెరగని చిరునవ్వుతో వారి విలువైన సమయాన్ని నాకు కేటాయించి తగిన సలహాలనిస్తూ నేను మలచిన ఈ "జీవన శిల్పానికి" ఒకింత కారణమైన మా గురువుగారు శ్రీ పి.చంద్రశేఖర్ అజాద్‌గారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

అచ్చుయిన ప్రతిదాన్ని చదివి బాగుందని మనస్ఫూర్తిగా మెచ్చుకునే నా పిల్లలు బన్నూ, సింగపూర్ లో ఉండటంతో ఫోనుల్లోనే నేను రాసిన కథలు చెప్పించుకుని విని, నేను చేసిన సేవా కార్యక్రమాలను గురించి అడిగి తెలుసుకుని మరీ ఆనందించే మా బుల్లమ్మాయ్ మరియు నేను రాసే రాతల్ని ప్రింటవుట్లు తీసిస్తూ నాకెంతో సహకరించటమే కాక, నాక్కొంత ప్రాక్టికల్ కంప్యూటర్ పరిజ్ఞానం అబ్బిందీ అంటే అది కేవలం మా సాయి వల్లే. వాడు నాకు కంప్యూటర్ నేర్పించే (అచ్చంగా గురువులాగా అప్పుడప్పుడూ ముద్దుగా విసుక్కున్నా) గురువుగారే కాదు నా సైన్యం కూడా.

నా చిన్నప్పటి నుంచీ కూడా నాకే చిన్ని కష్టం వచ్చినా తనదిగా ఫీలవటమే కాక నేనీ విధంగా ఉండటానికి నాకెంతో తోడ్పాటునిచ్చిన నా పెద్దక్క కాశీ అక్క, నా బాల్యంలో ఇంటికి సంబంధించి ఎలాంటి బాధ్యతా తీసుకోకుండా తోటి పిల్లగాళ్ళతో చెట్లమ్మటా,



పుట్లమ్మటా తిరిగి ఆటలు ఆడీ ఆడీ, అలసిపోయి చీకటడే వేళకి అమ్మెక్కడ కొడుతుందోనని భయం భయంగా ఇంటికొస్తే "దాన్ని ఆడుకోనియ్యమ్మా.. నేను చేస్తాన్లే" అని మా అమ్మ నాకు కేటాయించిన పనిని కూడా తనే చేసేసే లక్ష్మి అక్క నాకు మిగిల్చిన నా బాల్యస్మృతుల్ని నే మరువగలనా? అంతేకాక అచ్చుయిన నా కథలను చదివి "బాగున్నయక్కా" అంటూ నన్ను ప్రోత్సహించే నా అక్క పిల్లలు కళ్యాణి, శివ, రమ్య, సౌమ్య, హరి పవన్ అందరికీ నా ప్రత్యేక కృతజ్ఞతలు.

అంతేకాక గత నాల్గయిదేళ్ళుగా "వచ్చేస్తోంది వచ్చేస్తోందంటూ..." రాని పుస్తకం గురించి నిమిషాలకొద్దీ ఊదరగొడితే... ఏమీ అనలేక మౌనంగా భరించిన ఆత్మీయులు, స్నేహితులందరికీ... మరీ మరీ కృతజ్ఞతలు.

నా రచనలని ఆదరించి ప్రచురించి రచయిత్రిగా సాహితీ ప్రపంచంలో సూది మోపినంత స్థలం నాకు దక్కటానికి ముఖ్యకారకులు ఆంధ్రభూమి ఎడిటర్ శ్రీమతి ఎ.ఎస్. లక్ష్మి గారికి నా ప్రత్యేక కృతజ్ఞతా సుమాంజలులు. నవ్య, సుప్రభాతం, తెలుగు విద్యార్థి మొదలైన పత్రికల సంపాదకవర్గానికి నా ప్రత్యేక కృతజ్ఞతలు.

పుస్తకం ముఖచిత్రంగా మీరు వేసిన 'నవరసాలు' బొమ్మని వేసుకుంటానని ఫోన్ ద్వారా అభ్యర్థించిన వెంటనే తన అంగీకారాన్ని తెలిపిన ప్రసిద్ధ చిత్రకారులు శ్రీ బాపుగారికి, అందుకు ప్రేరణ నిచ్చిన బావ శ్రీ జుజ్జవరపు దుర్గాప్రసాద్‌గారికి, అంతేకాక "నవరసాలు" మూల ప్రతినుంచి పుస్తకానికి అందమైన ముఖచిత్రాన్ని తయారు చేసి ఇచ్చిన శ్రీ గంధపునేని కనక దుర్గాప్రసాద్, విజయవాడగారికి మరీ మరీ కృతజ్ఞతలు.

అదే విధంగా ఫోన్ చేసినప్పుడల్లా ఓపిగ్గా సమాధానం చెబుతూనే ఈ పుస్తకాన్ని ఎంతో అందంగా తీర్చి దిద్దిన పుస్తక రూపశిల్పి శ్రీ తాళ్లపల్లి మురళీధరగౌడ్‌గారికి, డి.టి.పి. చేసిన శ్రీ కె.బి.టి.కొండయ్యగారికి, అందంగా అచ్చు వేసిన కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్ వారికీ నా ధన్యవాదాలు.

పుస్తక ముద్రణకు గాను ప్రభుత్వ ప్రకటనలను విడుదలచేసి ప్రోత్సహించిన కమీషనర్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార, పౌర సంబంధశాఖ వారికీ, మరియు కమిషనర్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మహిళా, శిశు సంక్షేమశాఖ వారికి, సభ్య కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వారికి మరీ మరీ ధన్యవాదాలు. ముఖ్యంగా నా పాఠక దేవుళ్ళకు నా కృతజ్ఞతాసుమాంజలులు.

ఆఖరుగా కొన్ని కథల్లో (ముందు ముందు కూడా) తానే కథావస్తువుగా మారి ప్రోత్సహించిన అమ్మమ్మకు, అమ్మకు, నాన్నకు, రాయటానికైనా, ఏదైనా చేయటానికైనా అన్నింటికీ ఆ పైవాడే ఉన్నాడన్న... ధీమా... ఆయనే చూసుకుంటాడన్న... నమ్మకం... భరోసాతో... మరో పుస్తకంతో... ఇంకోసారి.

***కన్నెగంటి (యలమాటి) అనసూయ***

# కథా సూచిక

| | | |
|---|---|---|
| 1. | పడమటి సంధ్యారాగం | 15 |
| 2. | జీవన శిల్పం | 24 |
| 3. | ఒడ్డుకు చేర్చిన కెరటం | 27 |
| 4. | చైతన్యం | 39 |
| 5. | ఏ సంధి? | 42 |
| 6. | అమ్మా! నాకు పుట్టాలని లేదు | 44 |
| 7. | కన్నీరా!... కారకే గోదారి కొరదలొస్తాయి | 49 |
| 8. | రెండొందలు...! | 58 |
| 9. | ఆ మధురిమలో... | 66 |
| 10. | ప్రోత్సాహం | 76 |
| 11. | చిరునవ్వు | 82 |
| 12. | బియ్యపు రవ్వ ఉప్మా | 89 |
| 13. | మళ్ళీ బడికి | 97 |
| 14. | కొత్త మల్లెలు | 107 |
| 15. | వ్యాపారం | 117 |
| 16. | మథనం | 125 |
| 17. | గమ్యం | 131 |
| 18. | పెరటిమొక్క | 140 |
| 19. | కరిగిన పొరలు | 146 |
| 20. | మనసుకి చెకప్ | 158 |



# 1
# పడమటి సంధ్యారాగం

**ఓ** గంట పర్మిషన్ లెటరు పడేసి పడుతూ లేస్తూ హడావిడిగా స్టేషన్‌కి వచ్చేసరికి ట్రైన్ అరగంట లేటని చల్లగా చెప్పాడు బుకింగ్ క్లర్కు.

ఉసూరుమంటూ చేతిలో బ్యాగ్ కిందపెట్టి కర్చీఫ్‌తో ముఖం తుడుచుకుంటూ నిలబడ్డాను చేసేదేం లేక. మూడు పర్మిషన్లు తీసుకుంటే ఒక కేజువల్ లీవుగా పరిగణిస్తారనే భయంతో చాలా అరుదుగా ఎంతో పనుంటే తప్ప పర్మిషన్ జోలికి పోను. చ... చ... అనవసరంగా ఒక పర్మిషన్ వృధా అయింది. కాలేజీ వదిలిన తర్వాత వచ్చినా బండి దొరికేదే... అనవసరంగా కంగారు పడ్డాను. స్టేషన్‌కి ఫోన్ చేసి తెలుసుకున్నా సరిపోయేది. ఎందుకు తట్టలేదో తనకి... సర్లే... ఏం... చేస్తాం... అని మనసులో అనుకుని కౌంటర్ దగ్గరికి పోయి టికెట్ తీయబోయే దాన్నల్లా... ఎనౌన్స్ చేసిన తర్వాతే తీద్దాం లెమ్మని లేడీస్ వెయిటింగ్ రూంవైపు అడుగులు వేశాను. ఎప్పటిలాగానే మూసే ఉంది. ఎక్కడా కూర్చునే స్థలమే లేదు. బండి లేటవటంతో ప్లాట్ ఫాం నిండా జనం కిటకిటలాడుతున్నారు. టైం చూశాను. అయిదూ పదిహేన్నిమిషాలు. ఇంకో అరగంట దాకా బండి వచ్చే ఛాయల్లేవు. చెప్పిన ఆలస్యానికి బండి వస్తే రాజమండ్రి చేరుకునే సరికి తొమ్మిదిన్నర కావచ్చు.

ఆకలి కరకరమంటూంటే తినటానికేమయినా దొరుకుతాయేమో నని చుట్టూ కలియచూశాను. ఊహుఁ... దొరికితే అది పవర్‌పేట స్టేషనెందుకవుతుంది. ఏళ్ళకి ఏళ్ళు గడిచిపోతున్నా ఈ స్టేషన్ తీరూ తెన్నూ మారదు. ఇక ఇంతే...

దూరంగా ఒక మూలన సరుకులు మోసే ట్రాలీ కనపడితే అటుగా అడుగులు వేశాను కూర్చుందామని. ఉన్నట్టుండి...

'మేరాహై.. మేరాహై' వెనకనుంచి ఓ స్త్రీ గొంతు కీచుగా వినిపించింది. ఆమె గొంతులో వేదన స్పష్టంగా తెలుస్తుంటే... ఇంత జనారణ్యంలో ఎవరు ఎవరిది ఏమి ఎత్తుకుపోతున్నారో... అని గబుక్కున వెనుదిరిగి చూశాను.

ఏదో చిన్న గలాటా... చూడటానికి ముష్టిదానిలా ఉంది ఆ అరిచినామె. ఆమె చుట్టూ అప్పటికే నల్గురైదుగురు చేరిపోయారు. అందులో ఒకడు ఆమె వైపు కళ్ళెర్రజేసి చూస్తూ ఎందుకోసమో గద్దిస్తున్నాడు. ప్రతిగా కీచు గొంతుతో అరుస్తుందామె నాది నాదని హిందీలో... నాలుగడుగులు ముందుకేసి మరింత పరిశీలనగా చూశానామెని.

మాసిపోయిన గుడ్డసంచిని గుండెలకి అన్చి గట్టిగా పట్టుకుని కోపంతో గుర్రుగా చూస్తుంది అందర్నీ... ఆ చూపులో కాస్త భయం కూడా... చూస్తుండగానే గుంపు పెద్దదయింది. అందరి చూపులు ఆమెనే గుచ్చి గుచ్చి చూస్తున్నాయి. అందరి చూపుల్లో ఆమెపట్ల ఒకలాంటి అసహ్యం... ఏహ్యభావం... ఒక్కసారిగా నా మనసు ద్రవించిపోయింది.

పాతికేళ్ళకి మించి ఉండదు ఆమె వయసు. బాగా మాసిపోయి నల్లగా అయిపోయిన లుంగీ ముక్కని చుట్టూ తిప్పి బొడ్డుదగ్గర రెండు కొనల్ని ముడివేసింది. పైన అరిగి పాతదయిపోయిన పల్చటి చొక్కా, ఉండలు చుట్టుకుపోయిన కురుచని జుట్టూ... మొత్తంమీద ఆమె చూడ్డానికి రోడ్డుపక్కన బట్టలమ్ముకునే పేదింటి చైనా అమ్మాయిలా ఉంది.

"ఇంతకీ... కితాబ్ నీది అంటావ్ అంతేనా?" గుంపులో ఒకడు నవ్వుతూ అదేదో పెద్ద జోకయినట్టు వ్యంగ్యంగా అన్నాడు.

"ఆ... ఆ... మేరాహై... మేరా ప్యారా కితాబ్ హై" మూటని గుండెలకి మరింతగా బిగిస్తూ బెదురుగా అంది.

ఇంతకీ విషయం ఏమిటా అని అడిగాను అక్కడున్న కుర్రాడిని.

"నా డైరీ తీసేసిందండి... ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజ్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకుందామని అన్నీ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తీసుకుని వచ్చానండి. సంచిలో పెడితే నలిగిపోతాయని డైరీలో ఉంచి సంచి పక్కనే డైరీని పెట్టి ఫ్రెండ్ కనపడితే



మాట్లాడుతున్నాను. అంతలోనే డైరీ తీసేసిందండి... వెంటనే చూసుకున్నాను కాబట్టి నా పుస్తకాన్ని ఇదే తీసిందని తెలిసిందండి... లేదంటే... అయ్యబాబోయ్. ఊహించుకోవటానికే భయం పుడుతుందండి..."

ఇంతలోనే... అక్కడ పనిచేసే రైల్వే పోర్టర్స్ వచ్చి మిగతా వారితో చేరిపోయారు. అందులో ఒకడు... కాస్త ముందుకొచ్చి–

"పుస్తకమేనా? ఇంకేమైనా తీసిందా?" దర్జాగా అన్నాడు కాల్చుతున్న చుట్టని పట్టాలపైకి విసిరేస్తూ...

ఆ అడగటంలో ఎంత పొగరంటే ఆ స్టేషన్ తమ సామ్రాజ్యమన్నట్టు అక్కడ తామే న్యాయనిర్ణేతలమన్నట్టు.

"లేదండి... ఇంకేమీ తియ్యలేదు... పక్కనే ఇంకో బ్యాగ్ ఉందండి... దాన్ని ముట్టుకోలేదు. డైరీయే తీసేసిందండి" వాడి మాటల్లో అభ్యర్థన నీవే దిక్కన్నట్టు.

"ఆరితేరినోళ్ళకి తెలుత్తది పుస్తకాల్లో డబ్బులుంటయ్యని... ఇదలాంటి టైపే అయ్యుంటది. లేకపోతే పుస్తకమెందుకు తీస్తది... దీనమ్మా..." అంటూ చుట్టూ ఓసారి చూసి నెమ్మదిగా ఫ్లాట్ ఫాం అంచుకెళ్ళి తుపుక్కున ఉమ్మి మళ్ళీ వెనక్కొస్తూ...

"నీకు నీ పుస్తకమేగా కావాల్సింది... ఇలాటోల్లకి మెల్లగా చెబితే ఎక్కదు. ఆల్ల బాసలోనే చెప్పాల..." అంటూ ఆమె వైపు చూసి–

"పద పోలీసు టేసన్‌కి పోదాం. ఆ పోలీసోడు లాఠీతో నాలుగంటిత్తే లగెత్తుకుంటా వత్తాది మూటలోంచివతలకి... అప్పుడందులో, అందులో కూకుని చదూకుందూగాని నువ్వు (బూతుమాట) పుస్తకాన్ని" అని ఒక్క ఉదుటున ఆమె జబ్బ పట్టుకుని ముందుకి గుంజాడు. విసురుగా... పక్కకి పడిపోయిందేమో మోచేయి కొట్టుకుపోగా విరుచుకుపడింది ఒక్కసారిగా. మూటని మరింత గట్టిగా పట్టుకుంటూ–

"బద్మాష్... తుమ్ కౌన్‌హై? ఏ మేరా కితాబ్ హై. ఆప్ సబ్ కో కిస్ లియే? ముజ్ సే కీంచ్‌నేకో ఆప్ కౌన్ హై? యహి తమీజ్ హై... సారే మనుష్య సే తమీజ్ సే... బాత్కరో..." ఆమె అంత మానవత్వంతో మాట్లాడినా భాషరాని కారణంగా అక్కడెవరికీ అర్థం కాలేదని వాళ్ళ ముఖాలే చెబుతున్నాయి. అయినా వదల్లేదు... ఆమెనో పిచ్చిదానిగా చేసి అందరూ తలోమాట అంటూ... ఆమెని గేలిచేయటం మొదలెట్టారు..." దీనికి తోడు వొంటిమీద గుడ్డ కూడా సరిగ్గా లేదు... పుస్తకాలు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1067**

* * *